

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : జన చైతన్య యాత్ర జయప్రదం చేయండని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. మంగళవారం కుదూరు గేటు దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర గోడపత్రికను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ మండల నాయకులు హన్మంతు రాజు శివానిల ఖాదర్ తదితరులు విడుదల చేశారు. అనంతరం ఏ రాములు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకిస్తూ సంక్షేమం ,సామాజిక న్యాయం కోసం సిపిఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 27 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయన్నారు.

గ్రామల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే



నవ తెలంగాణ- ఊట్కూర్

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం యొక్క లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధి లోని పులుమామిడి గ్రామంలోని రామ లింగప్ప గుట్టపై సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశోక్ గౌడ్ వైస్ ఎంపీపీ ఎలా గౌడ్ మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

వెలుగులు నింపని ఉగాది

- కష్టాల్లో రైతులు..
- ఉపాధి లేని నిరుద్యోగులు
- మహిళలకు రక్షణ కరువు
- ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూపులు



జీవితమంటేనే కష్ట సుఖాల సమ్మేళనం. తీపి, చేదు, వగరు, పులుపు...ఇలా జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో కొత్త సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం మనందరికీ అలవాటే. మరి ఉగాదిని మరింత ఉత్సాహంగా జరుపుకొనేందుకు మీరూ సిద్ధమయ్యారా? ఈ శుభవేళ సాంప్రదాయబద్ధంగా కొత్త జీవితాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో వివిధ రంగాలకు చెందిన ప్రజలు సిద్ధమవుతున్నారు. అయితే రాష్ట్ర ప్రజల బాగోగులు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి/నర్వ/ కొత్తకోట /మరికల్

ఆంగ్ల సంవత్సరాది జనవరి 1న ఇలా మొదలు పెడతామో తెలుగు ప్రజలకు సంవత్సరాది నూతన సంవత్సరంగా పరిగణిస్తారు. జనవరి మొదటి తారీకున రాకుండా ఉగాది పండుగ రోజు నుండే నూతన సంవత్సరం మొదలవుతుంది. పండుగ రోజు యువత మహిళలు విద్యార్థులు వివిధ రంగాలకు చెందిన వారు తమ లక్ష సాధన కోసం వివిధ రకాల పనులు మొదలు పెడతారు. కొందరు వాహనాలు ఖరీదు చేస్తే మరికొందరు భూములు ఇంకొందరు కంపెనీలు ఫైనాన్స్ సంస్థలు ప్రారంభించి వ్యాపార రంగంలోకి అడుగు పెడతారు. ఆర్థికంగా అభివద్ధి చెందిన వారు కొంతమంది వ్యాపారం లోకి అడుగుపెట్టడం నిజమే కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు విద్యార్థులు యువకులు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక భారంతో కంగిపో తున్న రైతులను రుణమాఫీ ద్వారా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఇప్పటికీ నాలుగు ఉగాది పండుగలు దాటిన రుణమాఫీ మాత్రం అమలు కాలేదు. దీంతో రైతాంగం ఉగాది రోజైన రుణమాఫీ అమలవుతుందో ఏమోనని ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు. గత ఖరీఫ్ అధిక వర్షాలతో వరి, పత్తి ,మొక్కజొన్న ,వేరుశనగ ,ఆముదం వంటి పంటలు నీటి పాలయ్యాయి. 10 శాతం దిగుబడి అయిన రాలేదు. దీంతో రైతులు పీకల లోతు అప్పుల్లోకి కూరుకుపోయారు. పంట నష్టాన్ని పరిశీలించి పరిహారం అందిస్తారేమోనని రైతులు ఆశపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అయితే ఆ దిశగా అడుగులు వేయ లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు చేసి ఈ జిల్లా ప్రజలను ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరారు.

వసంత సౌరంభంతో ఉగాది సంబరం

నేటి హై 'టెక్కు' యుగంలోనూ సంప్రదాయాలను మరచి పోకుండా భక్తి శ్రద్ధలతో ఉగాది పర్వదినాన్ని జరుపుకోవడం మన సంస్కృతి విశిష్టత. తెలుగువారి దుస్తులు, భాష, ఆహార అలవాట్లు అన్నీ ప్రత్యేకమైనవే.

– వారణాసి సుబ్రమణ్యం, సుప్రియ, దంపతులు

మారుతున్న ట్రెండ్ - చేరగని సంప్రదాయ బ్రాండ్

మన సాంప్రదాయాలు, పండుగలకు ఉన్న విలువలు నానాటికీ పడిపోతున్నాయి. పండుగల ప్రాముఖ్యత, వాటికి సంబంధించిన విషయాలు నేటి తరానికి తెలియడం లేదు. పర్వదినం అంటే ఆనందంగా గడపడమే అనేది ఎక్కువ మంది అభిప్రాయం. గతంలో కేవలం భక్తి మాత్రమే ఉంటే నేడు పండుగ సందడిలో వినోదం కూడా భక్తితో సమ్మేళితమవుతోంది.

– బుద్దారం రమేశ్ చారి, ప్రైవేట్ ఎంప్లాయ్

కొత్త ఆకాంక్షలకు చిగుళ్ల వేసే రోజు.

వసంత కాలం ఆరంభంలో ప్రకృతిలోని చెట్లు చిగురించినట్లే... మనిషి కూడా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని ఉగాది పండుగ సూచిస్తుంది. పండుగలు మన సంప్రదాయాలను, సంస్కృతిని గుర్తు చేస్తాయి.

– భవ్య, గృహిణీ

ఉగాది ఉషస్సు... తెలుగు వారికి యశస్సు

మనసు పొదరింట్లో ఆశల హరివిల్లును పూరించే సంవత్సరాది ఉగాది రోజున కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడం ప్రత్యేకత. ఈ పండుగ రోజునే ఆశయాలు, ఆకాంక్షలు మనో మందిరంలో పురుడు పోసు కుంటాయి. ఇలాంటి పర్వదినం రోజున మన ఆచార వ్యవహారపు అలవాట్లతో మురిపించాలి. పండుగల వైశిష్ట్యాన్ని భావి తరాల వారికి అందించేందుకు వాటిని సంప్రదాయ రీతిలో జరుపుకోవడం ఎంతైనా అవసరం.

సురేఖా సుధాకర్, ప్రైవేట్ టీచర్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో మంగళవారం హాత్ సే హాత్ జోడోయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించ డానికి హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందజేస్తామని. ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణ మాఫీ, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషి చేస్తా

నవ తెలంగాణ- మిడ్జిల్



జడ్చర్ల నియోజకవర్గం లో అవినతి రహిత సమాజానికి నిరం తరం కృషి చేస్తానని జాతీయ సమాచార హక్కు పరి రక్షణ సమితి జడ్చర్ల నియోజక వర్గం కోఆర్డినేటర్ పాండు రంగారావు అన్నారు. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ఆదేశాను సారం కన్నెబోయిన ఉషారాణి రాష్ట్ర కోఆర్డినేటర్ నియామక పత్రంనీ మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన పాండురంగారావుకు మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు అదే మాదిరిగా నాపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యత నాకు అప్పగించి నందుకు అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. మీకు మరియు ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు కలగకుండా సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సంవస్థను ముందుకు కొనసాగిస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకంతో జడ్చర్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమించినందుకు జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు కు నా ఎన్నికకు సహకరించిన జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులకు సమాచార హక్కు చట్టపైన అవగాహన కల్పిస్తానని తెలిపారు. ప్రతి యువకుడు ప్రశ్నిస్తే తత్వాన్ని నేర్చుకోవాలని సమాజంలో జరుగుతున్న అన్యాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.

సామాజిక మాధ్యమాల దుర్వోగం చేస్తే కఠిన చర్యలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



సామాజిక మాధ్య మాలను దుర్విని యోగం చేస్తూ ప్రజలలో విద్వేషాలను సృష్టించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోబడును! జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన ద్వారా వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసభ్యకరమైన పదజాలంతో పోస్టులు పెట్టే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాము. ఈ మధ్యకాలంలో కొందరు విదేశాల్లో ఉంటున్న వారు తమపై ఎలాంటి చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని భ్రమలో ఉండి సోషల్ మీడియాలో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న విషయం దృష్టికి వస్తున్నాయి పోలీసు శాఖకు ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో/సోషల్ మీడియా సెల్ ద్వారా నిరంతరం (24/7) పర్యవేక్షణ చేస్తూ అట్టి నేరానికి పాల్పడిన సంబంధిత వ్యక్తులపై లేదా సమూహంపై కేసును నమోదు చేసి తగిన చర్యను తీసుకోబడునని స్పష్టం చేసారు. కేసులు నమోదైతే వారికి జారీ కాబడిన పాస్ పోర్ట్ లు, వీసాలు రద్దు చేయడం జరుగుతుందని తెలియజేసారు. కేసులు నమోదై న వారికి పాస్ పోర్టులు రద్దు చేయబడిన వారికి మళ్లీ ఏట్టి పరిస్థితుల్లోనూ పాస్ పోర్టులు జారీ కావని స్పష్టం చేసారు. మరికొందరు ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ వివిధ మతాలకు చెందిన వారి విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మత విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాము. ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ఉండే పోస్టులు పెట్టి ఎక్కడో జరిగిన సంఘటనలను వక్రీకరిస్తూ ఊహాజనితమైన పోస్టులు పెట్టడం కూడా నేరమని పేర్కొంటున్నాము. సోషల్ మీడియాను వేదికగా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన విమర్శలు దూషణలు చేసిన, సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే చర్యలకు పాల్పడే వారిపై నమోదైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ కొనసాగించి నిందితులకు త్వరితగతన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని మరియు అవసరమైన నేరస్తులపై హిస్టరీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేసి, ఇట్ యాక్ట్ చట్టం నమోదుకు అవకాశము కూడా కలదని తెలియజేశారు.

జడ్చర్ల బీజేపీలో కుమ్ములాటలు

- మహిళా నాయకురాలి దురుసు ప్రవర్తన పై అధిష్టానానికి ఫిర్యాదు

నవతెలంగాణ -జడ్చర్ల



జడ్చర్ల బిజెపి పార్టీలో అంతర్గత కుమ్ములాటలు విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి.. రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఒకవైపు అధిష్టానం కృషి చేస్తుంటే నియోజకవర్గాల్లో చోటా మోటా లీడర్లు తమ ఆధిపత్యం కొరకు పాకులాడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఇటీవల జడ్చర్ల బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు రోజురోజుకు పెరిగిపోతుంది. ఇందుకు కారణం మొదటి నుంచి పార్టీలో పని చేసిన నాయకులకు కొందరైతే బిజెపి పార్టీలోకి రాజకీయ ప్రవేశం చేసి పార్టీలో కీలకంగా మారెందుకు ప్రయత్నిస్తున్న మహిళ నాయకురాలు మరొకరు. ఇప్పటికే జడ్చర్ల నియోజ కవర్గం లో బిజెపికి అంతంత మాత్రం గుర్తింపు ఉన్న ఇటీవల కార్యక్ర మాలను చురుకుగా చేస్తూ ప్రజల నోట్లో పార్టీ బలంగా ఉందని తీసుకెళ్తున్న తరుణంలో ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవడమే కాకుండా నలుగురిలో బూతులు తిట్టుకునే స్థాయికి పడిపోయింది. జడ్చర్ల మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజును ఇటీవల బీజేపీ చేపట్టిన నిరసన దీక్షలో అదే పార్టీకి చెందిన మహిళ నాయకురాలు బాలా త్రిపుర సుందరి బహిరంగంగా బూతులు తిట్టడం ఇప్పుడు చర్చనీయంగా మారింది. మండలంలోని కోడుగల్ గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కూడా బిజెపి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిందని వారు ఆరోపిస్తున్నారు. ఆమె ప్రవర్తన పై నాయకులు విసుకు చెందడమే కాకుండా తమ తప్పులు లేకుండానే కార్యకర్తలను నాయకులను ఇష్టానుసారంగా అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేయడంతో పాటు త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని కలిసి ఇక్కడ జరుగుతున్న తతంగం వివరిస్తామన్నారు. మహిళనని చూడకుండా ప్రవర్తిస్తున్నారు : బాలా త్రిపుర సుందరి: జడ్చర్ల నియోజకవర్గం లో బిజెపి పార్టీలో అతి తక్కువ మందిని మహిళలముండగా పార్టీ కార్యక్రమాలకు ధర్నాలకు హాజరైన సమయంలో మాపై కొందరు చెప్పుకోలేని విధంగా ప్రవర్తించడమే కాకుండా మమ్మల్ని తక్కువచేసి మాట్లాడుతున్నారు. సొంత పార్టీలో మహిళలకే ఇలాంటి పరిస్థితి ఉంటే మేము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక మా ఆవేదన వ్యక్తం చేస్తున్నాం. ఇక్కడున్న కొందరి ప్రవర్తనపై మరో రెండు రోజుల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడిని కూడా కలిసి ఫిర్యాదు చేశారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం: సీపీఐ(ఎం)





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానం ప్రతిఘటిద్దామని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న జరిగే మహా సంఘర్షణ ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు వరద గలెన్న వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న కరోనాలో కష్టకాలంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించలేక పోయిందన్నారు. ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతా ఉన్నాడు తక్షణమే నిత్యావసర ధరలను తగ్గించాలని వారు మండిపడ్డారు. ప్రతి కొట్టి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను తొలగించడం దుర్మార్గమన్నారు. నూతన కార్మిక లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను రోడ్లమీదకి నెట్టేసే విధంగా కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు కార్మికులకు నష్టదాయకం చేసే ఈ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేట్ పరం ఆపాలని.నూతన వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి రైతులను భూమి నుంచి దూరం చేయడమే తప్ప మరొకటి కాదని ప్రజలు రైతులు చైతన్య వంతమై దేశ రాజధాని లో పోరాటం చేస్తే చట్టాలు వెనక్కి తగ్గిన చరిత్ర రైతాంగానికి దక్కిందన్నారు. దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేదన్నారు రైతుల పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాల వల్ల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలకు ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మండిపడ్డారు. విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి రాజ్ కుమార్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుతారి తిరుమల్లయ్య సిఐటియు నాయకులు ఎర్ర నరసింహులు విశ్వనాథం బాలకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : కార్మిక హక్కుల రక్షణ కోసం ఏప్రిల్ ఐదు నచ్చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి కోరారు. మంగళవారం సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అడ్డాకల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జంతర్ మంతర్ దగ్గర లక్షలాది మంది కార్మికుల చేత పెద్ద ఎత్తున ధర్నా మరియు ర్యాలీ నిర్వహించబడుతుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటగ్యాస్ కేంద్ర ఎక్సైజ్ పన్ను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాలైన ముఖ్యమైన వస్తువులు పంపిణీ చేయాలని, అటవీ హక్కుల చట్టం కఠినంగా అమలు చేయాలని అన్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం.పౌల్,డి.నగన్న, ఎం రాములు ఎం బాలస్వామి ఏం బాలయ్య పాల్గొన్నారు.

దోషులను శిక్షించకపోతే ఆందోళన ఉధృతం



మిడ్జిల్ : వాటర్ మ్యాన్ వెంకటయ్య పై దాడి చేసిన వ్యక్తులను చిక్కించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి మధు డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని బోయిన్‌పల్లి గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయతీ వాటర్ మ్యాను, వెంకటయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాయపై దాడి చేసిన దోషులను తక్షణమే అరెస్టు చేయాలని అకారణంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, వారు డిమాండ్ చేశారు. లేనిచో గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ గా పనిచేస్తున్న వాటర్మెన్లు, ఎలక్ట్రిషన్లు, కారోబార్ ,బిల్ కలెక్టర్లు ,శానిటేషన్ వర్కర్లు విధులు వెంకటయ్యకు మద్దతుగా బహిష్కరిస్తామని తెలిపారు. బోయిన్పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన ఘటన దాడి దిగ్భ్రాంతి కలిగిస్తుందని, రాత్రి మద్యం సేవించిన యువకులు వెంకటయ్యకు పై దాడికి పాల్పడడం దారుణమన్నారు. సర్పంచులు, పంచాయతీ అధికారులు ,పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు జిల్లా నేతలు ఆయనకు ధైర్యం చెప్పి భరోసా కల్పించి ,సంఘము ఆయనకు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డిని కలిసి దాడి చేసిన దోషులను శిక్షించే రకంగా గ్రామ పెద్దలు ,వార్డు మెంబర్స్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆయన స్పందించి ఖచ్చితంగా దోసులను గుర్తిస్తామని ,పోలీసు కేసు ఇచ్చామని చర్యలు చేపడతామని హామీనిచ్చారు. అనంతరం మిడ్జిల్ ఎస్సై రామ్ లాల్ నాయక్ ను కలిసి దోషులను గుర్తించి అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు యాదయ్య, చెన్నయ్య ,వెంకటయ్య ,శేఖర్, శ్రీను, శివ ,సంజయ్య ,రాములు, లక్ష్మయ్య, శేఖర్ ,వెంకటయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరం ప్రారంభం..



నవ తెలంగాణ వెల్దండ

తెలంగాణ రాష్టం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని భైరాపూర్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యెన్నం భూపతి రెడ్డి,సర్పంచ్ దార్ల కుమార్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకాన్ని ప్రార్భించారని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు, శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తరని అన్నారు. ఈ కార్యక్రమం మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ భాస్కర్ రావు , బిఆర్ఎస్ మండల నాయకుడు జైపాల్ నాయక్ , భైరాపూర్ ఉప సర్పంచ్ పబ్బు రమేష్ గౌడ్ , గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొరెంట్ల జగన్ యాదవ్ , వైద్య బృందం గ్రామప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఏదైనా పోటీకి సిద్ధం

- ప్రజా సేవకుడు ఉప్పల
- నిరాడంబరతకు నిలువెత్తు సాక్ష్యం
- నిరుపేదలకు తోచిన విధంగా ఆర్థిక సహాయం
- ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చాలామంది నాయకులు మనకు కనిపిస్తారు. వారికి పార్టీ పేరు ప్రఖ్యాతులు తప్ప సొంత ప్రజాబలం ఉండదు. వారికి రాజకీయ పార్టీ పేరు ప్రతిష్టల మీదనే వాళ్ల గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. అలాగని ప్రభుత్వ నుండి వచ్చే నిధులు తప్ప జేబు నుండి నయా పైసా ఖర్చు చేయరు. ఇటువంటి వారిని ప్రజలు ఉరి చూసి దెబ్బతీయడం ఖాయమని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆయన మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ... వచ్చే శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేయడం ఖాయమన్నారు. పార్టీ ఏదైనా గెలుపు తథ్యమన్నారు. చివరికి ఫార్వర్డ్ బ్లాక్ నుండి సింహం గుర్తుపై పోటీ చేసి గెలిచి తీరుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాకు ప్రజా పునాది ఉంది. ఇది వరకే తెలంగాణ ప్రభంజనం ఉన్న సమయంలోనే తలకొండపల్లి జడ్పిటిసి మొదలుకొని స్థానిక సర్పంచులు దాకా అన్ని స్థానాలను గెలిపించుకున్న. 1100 మందికి ఇల్లు లేని నిరుపేదలకు అన్ని సౌకర్యాలతో ఇల్లు నిర్మించి ఇచ్చా. కరోనా సమయంలో వేలాది మందికి ఉచితంగా మందులు కరోనా కిట్లు శానిటైజర్ అందజేశాను.నా ప్రధాన ఎజెండా విద్య వైద్యం అందించడమే. అందుకనే నిరుపేదలకు విద్య వైద్యం అందుబాటులోకి తేవడమే నా లక్ష్యం. అందుకే ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి రోగ నిర్ధారణ తర్వాత ఉచితంగా మందులు అందజేస్తున్నాము. ఎవరొచ్చి అడిగినా లేదనకుండా ఆర్థిక సాయం ఇతర మౌలిక వస్తువుల కల్పన తదితర అనేక అవసరాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశాను. ఓటరు మహాశయులు ప్రజా సేవకులను మరిచిపోరు. ప్రజాసేవకుడిని ఏదో రూపంలో ఆదుకుంటారు. నాయకుడిగా గెలిపిస్తే మునుముందు మరింత రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలకు సహకరించినట్లు అవుతారు. కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజాసేవకే అంకితం అయ్యాను. అందుకే ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మరిన్ని ఉన్నతమైన అప్పుడి పనులు చేసి ప్రజల నుండి దీవెనలు పొందుతానని విశ్వసిస్తున్న అని తెలిపారు.



NOTICE

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM CHIEF JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD.

O.P.NO. 280 OF 2021

BETWEEN:-

Yata Manemma ......Petitioner

AND

Md. Wajid Ali & others .....Respondents

To

Md. Wajid Ali S/o Md. Pasha Ali, Aged about 48 years, Occ: TSRTC Driver, Staff No.150387, R/o H.No.2-9-35/A, Near Bharath Talkies, Madina Masjid Area, Mahabubnagar town and district.

That the above named petitioner filed the above claim petition against you along with others for the injuries sustained by her in a motor accident, occurred on 10-12-2018, at about 09:00 hours, on NH-44 road, near National Restaurant, Kaverammapeta Road, Jadcherla, Mahabubnagar district, Telangana State and the said case is now posted to 03-04-2023 for your appearance. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

"BY THE ORDER OF THE COURT"

P. GIRIVARDHAN REDDY
Advocate
H.No. 4-31, Flat No.201, Hanuman Swathi Plaza, Vikashnagar, Dilshuknagar, Hyderabad - 500060. Cell: 9440322453



'పది ' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : ఇన్‌చార్జి కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి : పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ మీటింగ్ హాల్లో పదో తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంటల్ అధికారి కస్టోడియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 37 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 7054 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. నిర్వహణకు ముందు, నిర్వహించాక పరీక్షల అధికారులు చేయాల్సిన పనులపై సమీక్షించి వివరించారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ ఉంటుందన్నారు. జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దని తెలిపారు. వైద్య సిబ్బంది ఓఆర్ఎస్, ముఖ్య ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. ఆర్టీసీ వారు జిల్లాలోని నలుమూలల నుండి బస్సులు నడపాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు ముందే ప్రశ్నాపత్రాల బండీలను తెరవాలన్నారు. అలాగే జవాబు పత్రాలు కూడా కట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఈవో రవీందర్ ఆర్‌డిఓ పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషక అభియాన్

పెబ్బేరు : మండలకేంద్రంలోని నాలుగు, ఐదు ,ఒకటో అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామంలోని ఐదు జంటలు పాల్గొని రుచికరమైన వంటలను తయారు చేసి కార్యక్రమంలో ప్రదర్శించారు. అంగన్వాడీ టీచర్లు పసి పిల్లలకు పోషికాహారాన్ని అందించడంతో పాటు గ్రామంలోని యువ జంటలకు రుచికరమైన వంటలపోటీలో మెలకువలు నేర్పడం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ హెచ్ఎం నాగేశ్వరమ్మ ఎంఆర్సీ వెంక టేష్ , వార్డు సభ్యులు శివలీల , అంగన్వాడీ టీచర్లు సుగుణ బాయి, మహేశ్వరి, హెల్పర్లు బుచ్చమ్మ , నీరజ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట పస్తులు..!

- అంగన్‌వాడీలకు అందని జీతాలు
- నెలలుగా పెండింగ్‌లో సమస్యలు
- అదనపు బాధ్యతలతో సతమతం

నవ తెలంగాణ - వనపర్తి

భారతదేశంలో ప్రభుత్వాలకు , ప్రజలకు వారధిగా పని చేస్తున్నది అంగన్‌వాడీ వ్యవస్థ. ఈ వ్యవస్థను 1975లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రారంభమై దేశమంతా విస్తరించింది. అందులో భాగంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్ నగర్ జిల్లాలోని కొల్లాపూర్, వనపర్తి, ఆత్మకూరు ప్రాంతాల నుంచి మూడు ప్రాజెక్టులుగా 1998లో ప్రారంభమైంది. ఆనాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నది కేవలం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మాత్రమే. అలాంటి ఈ వ్యవస్థ నేడు నానా చాకిరీ చేయించుకుంటూ ప్రభుత్వాలు పక్షపాత ధోరణి వహిస్తున్నాయి తప్ప, వారి జీవితాల సాధకబాధకాలను చూడకుండా కడుపులు మాడ్చుతూ పనులు సక్రమంగా చేయడం లేదని కొర్రీలు పెడుతుండటం గమనార్హం

9 నెలలుగా జీతాలు లేవు..?

వనపర్తి జిల్లాలో 589 అంగన్వాడీ సెంటర్లలో 589 మంది టీచర్లు, 546 మంది ఆయాలు పని చేస్తున్నారు. వీరిచేత అధికారులు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. ఇప్పటి వరకు 9 నెలల జీతాలు, 5 నెలల రూమ్ రెంట్లు, 4 నెలలు కూరగాయల బిల్లులు, 2 నెలల గ్యాస్ బిల్లులు, 2 నెలలుగా ఎఓపీ ట్రైనింగ్, 2017 నుంచి టీఏ, డీఏలు కూడా ఇప్పటి వరకు చెల్లించలేదు. ఇందులోనూ కొందరికి జీతాలు వేయడం, మరికొందరికి వేయకపోవడం చాలా విడ్డూరం.

గ్రామీణ,పట్టణాల్లో అన్నీతానై పనిచేసే అంగన్‌వాడీలకు సమయానికి జీతాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. తొమ్మిది, 10 నెలలుగా వేతనాలు, కూరగాయల బిల్లులు, రూం రెంట్లు అందక ఆగచాట్లు పడుతున్నారు. టీఏ, డీఏల సంగతి సరే సరి. జీతాలు చేయాల్సిన అధికారులు ఇప్పుడు, అప్పుడు అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. గట్టిగా అడిగితే పనుల్లో కొర్రీలు పెడుతూ నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఒకరకంగా వెట్టి చాకిరీ చేస్తున్నా.. వారికి జీతాలు చెల్లించకుండా కడుపులు కాల్చుతూ పండుగపూట కూడా ఆ కుటుంబాలు పస్తులుండడం ప్రభుత్వ పాలకులు, అధికారుల వివేకానికే వదిలేయాలి.

అసలు కంటే .. కొసరు పనులే అధికం

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంటూ పిల్లల ఆలనా, పాలనా చూడాల్సిన టీచర్లు, హెల్పర్ల చేత అసలు కంటే .. కొసరు ఎక్కువైన చందంగా సర్వేల పేరుతో ప్రతి సమాచారాన్ని ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి చేరవేయడంలో,



పనులు చేయడంలో పూర్తి బాధ్యతంతా వారిపైనే మోపారు. బాలింతల బాగోగులు, పసి పిల్లల రికార్డుల నమోదు, దివ్యాంగుల గుర్తింపు, వృద్ధుల బాగోగులన్నీ వారే నమోదు చేయాలి. గ్రామ పంచాయతీ సర్పంచి, సెక్రెటరీ నుంచి జిల్లా అధికారుల వరకు అన్నీ తామై చూసుకుంటున్నారు.

పనులు చేయించుకున్నారికైనా జీతాలు ఇవ్వరా..?



అంగన్‌వాడీలతో నానా చాకిరీ చేయించుకుంటున్నారు. పనులు పూర్తి చేశాక... నెలలు గడిచినా జీతాలు ఇవ్వరా..? పనులు చేసే వారికి ప్రభుత్వం, అధికారులు జీతాలు ఇవ్వకుంటే ఎవరికి ఇస్తారు. పండుగకైనా వారిని సంతోషంగా ఉంచరా..? పెండింగ్‌లో ఉన్న జీతాలు, రెంట్లు, అన్ని రకాల బిల్లులు వెంటనే చెల్లించాలి.

- పుట్ట ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు

జీతాలపైనే ఆధారపడ్డ కుటుంబాలు ..



ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి జీతాల మీదనే 99 శాతం అంగన్‌వాడీల జీవితాలు ఆధారపడి ఉన్నాయి. అంగన్ వాడీ కేంద్రాలతో పాటు అధికార యంత్రాంగానికి అన్ని పనులు చేస్తున్నాం. మాకు జీతాలు సక్రమంగా చేయడం లేదు.అడిగితే ఏవేవో కారణాలు చెబుతున్నారు. కొత్త సంవత్సరం ఉగాదికి పస్తులుండడం ప్రభుత్వానికి సరికాదు.

- జ్యోతి, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు, వనపర్తి.

పండుగకు కుటుంబాన్ని పస్తులు ఉంచాలా..?



శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. పోషణ పక్వాడ్ ప్రోగ్రాం రోజూ చేయాలని చెప్తున్నారు. కానీ పెండింగ్ జీతాలు రాకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాల్ చేసినా రెస్పాన్స్ ఇవ్వరు. ప్రోగ్రాంలు చేయాలంటే డబ్బులు కావాలి. గట్టిగా అడిగిన వాళ్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. 'అన్నింటికీ ఓర్పుగానే పని చేసి పండుగకు కుటుంబాన్ని పస్తులుంచాలా?'

- శారద,అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు.

ఆన్లైన్ చేయకుంటే జీతాలు ఇవ్వరంట..?



అంగన్వాడీ టీచర్లు ఆన్లైన్ పనులు చేయకుంటే.. ఎందుకు మీకు జీతాలని అధికారులంటున్నారు. పనులు పూర్తి చేశాకే జీతాలు అడుగుతున్నాం. పెండింగ్‌లో ఉన్నా జీతాలివ్వాలి. పనులు చేసిన నెలలకైనా జీతాలు ఇస్తే పస్తులుండాల్సిన పరిస్థితి రాదు. ఇలా పస్తులుంచితే ఎలా పని చేయగలుగుతాం. మాపైనే ఆధారపడి ఉన్నాయన్న ధ్యాస అధికార యంత్రాంగానికి ఉండాలి.

- నారాయణమ్మ, టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి.

ఏప్రిల్ 3 వరకు పోషన్ పక్వాడా - 2023

- ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవ తెలంగాణ - వనపర్తి

జిల్లాలో మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషన్ పక్వాడా - 2023 కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులతో మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహించనున్న పోషన్ అభియాన్ లో పోషన్ పక్వాడా-2023 కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ మిల్లెట్లను ఆహారంగా ప్రతిరోజు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణులు, ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యాచరణ ప్రకారం ఆవాసం చేసుకున్నట్లు తెలియజేశారు. పోషన్ పక్వాడా- 2023 వేడుకల కింద పోషణ ఆహార మిల్లెట్స్ కోసం అన్నమైన ప్రచారం, ప్రజాదరణ, స్వస్థ్ బాలక్ స్పర్ధ/ ఆరోగ్యమైన పిల్లల పోటీ వేడుకలు, సక్షం అంగన్‌వాడీలను ప్రోత్సహించడం లో తీసుకురావడం అనేమూడు కార్యక్ర మాలను రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. నిర్వహించిన కార్యకలాపాల వివరాలను జన ఆందోళన్ డ్యాష్ బోర్డ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వివరాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈనెల 23, 24 తేదీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ట్రైబల్, సోషల్ వెల్ఫేర్, బీసీ, మైనార్టీ పాఠశాలల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో మిల్లెట్ పాత్రపై వ్యాసరచన,డ్రాయింగ్, న్యూట్రిషన్ ఫెయిర్ పోటీలను, మిల్లెట్ ఫుడ్ ఉపయోగాలు, ప్రయోజనాలపై కల్పించడం, ఇతర పోటీలను నిర్వహించాలని పేర్కొన్నారు. పిల్లలు మిల్లెట్ ఫుడ్ తీసుకునేలా ప్రోత్సహించాలని, మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అంగడూర మహిళలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గతంలో తీవ్ర అనిమియా ఉన్నవారికి మరోసారి పరీక్షలను నిర్వహించి, సమస్య తీవ్రతను బట్టి వారిని మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రికి పంపించాలని సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాల విద్యార్థినులకు అనిమియా పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, డీఆర్డీఓ, డీఈవో, డీఆర్డీఓ, డీపీఓ, డీఎంహెచ్ఓ, డీటీడీఓ, బీసీ మైనార్టీ, సంక్షేమాధికారులు సిబ్బంది సిరిసిల్ల పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి : ఎస్పీ



వనపర్తి రూరల్ : విధులపట్ల అంకితభావంగా కలిగి ఉండాలని జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని చట్టాలను న్యాయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి అన్నారు, మంగళవారం నాడు ఖిల్లా ఘనపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు వివరాలను ఎస్సై కె శ్రీహరిని అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్లో రిసెప్షనిస్ట్ ను తనిఖీ చేసి ఫిర్యాదుదారులతో ఎలా వ్యవహరిస్తున్నారు ఫిర్యాదులు కేసుల రికార్డులను ఆమె పరిశీలించారు స్టేషన్ లో ఉన్నటువంటి రిసెప్షన్ కౌంటర్ ను సందర్శించి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం సమాచారం చేసిన రిసెప్షన్ డైరిని ఆమె పరిశీలించారు మరియు లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూమ్, పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు ఎవ్వరు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని, ఆర్థిక నేరాలను కట్టడి చేయడానికి సీసీటీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ప్రజలు ఎటువంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా తెలుపవచ్చన్నారు.రోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని రాత్రి సమయంలో లాడ్జీలు బస్ స్టాండ్‌లు తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ఆదేశించారు నియోజకవర్గం గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఉపయోగపడే విధంగా గ్రామాల పెద్దలకు పోలీసు అధికారులు సిబ్బంది కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనందరెడ్డి కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు

ఉపాధి హామీపై నిర్లక్ష్యం తగదు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు



వనపర్తి/ఆత్మకూరు : ఉపాధిహామీపై నిర్లక్ష్యం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్‌పేట గ్రామం ,ఆత్మకూరు మండలం బాలకృష్ణ పురంవద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారితో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నీరుగార్చిందని, ప్రతియేటా రూ.260000, కోట్లు ఉపాధిహామీకి అవసరమైతే.. ఈ సంవత్సరం కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించడం ఆవేదన వ్యక్తం చేశారు. దేశమొత్తంలో దాదాపు 50 శాతంగా వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలతో పేదల నుంచి ఈ పథకం దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. అలాగే కార్మిక సమస్యలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం,సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రూ.60 వేల విరాళం

పెబ్బేరు : ఆలయంలో ప్రతి అమావాస్యకు జరిగే అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన వంటపాత్రల కోసం రూ.60 వేల విరాళాన్ని భక్తుడు అందజేశారు. ఆలయ నిర్వాహకులకు ఆ కార్యక్రమాల అందించారు. మునిసిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట చెలిమిల్ల వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి నెల అవసరమగు వంట పాత్రల నిమిత్తం చెలిమిల్ల కు చెందిన పిట్టల ఆంజనేయులు అలియాస్ దుబాయ్‌ అంజి సేవాదృక్పథంతో ఆరవై వేల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ డబ్బుతో ఆలయానికి శాశ్వత వంటపాత్రలను సమకూర్చుకోవాలని దాత సూచించారు. ఆయన కోరిక మేరకు పాత్రలు ఆలయకమిటీ సభ్యులు సమకూర్చుకున్నారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలసమక్షంలో విరాళం అందించిన దాతను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజు ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి ఎవరైనా భక్తులు తమ వంతు విరాళాలను సమర్పించాలనుకుంటే సెల్. 9912981265 నెంబరును సంప్రదించాలని కోరారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు



చిన్నంబావి : జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు , మండల కార్యదర్శి రాజేంద్ర గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో రత్నగిరి కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 17 నుంచి మార్చి 29 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జన చైతన్య యాత్రలు జరుగుతున్న సందర్భంలో వనపర్తి జిల్లా కేంద్రానికి మార్చి నెల 28న బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు.బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ కరిస్తూ .. పెట్రోల్ డీజిల్ గ్యాస్ తదితర నిత్యావసర సరుకులను నిరంతరం పెంచుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాన్ని మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కి నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పిస్తానన్న నరేంద్ర మోదీ వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలనను ఎండగడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీపీఎం చేస్తున్న జనచైతన్య బస్సు యాత్ర ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తూ జరుగు బస్సు యాత్రకు ఘన స్వాగతం పలకాలని సీపీఎం కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు ఈ బస్సు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ బస్సు యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , చుక్క రాములు,టీ సాగర్ , రాష్ట్ర సీపీఎం నాయకులు రానున్నారని, జిల్లా నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగు బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వెంకటేష్, వెంకటస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ధర్నా

వనపర్తి : హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వనపర్తి తహసీల్దార్ కార్యాలయం దగ్గర తెలంగాణ ఆల్ హమాలీ ఫెడరేషన్ సీఐటీయు అనుబంధం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి తెలంగాణ ఆల్ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీఐటీయు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్లే హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీలను అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 1976లో అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. 1976 చట్టాన్ని రద్దు చేసిందన్నారు. 2008 సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులను కేటాయించలేదన్నారు. నేటికీ ఆ చట్టాన్ని అమలు కాలేదన్నారు. హమాలీ వెల్ఫేర్ బోర్డు కమిటీలు వేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేళ్లయినప్పటికీ నేటికి పునరుద్ధరించలేదన్నారు.వెంటనే హమాలీలకు అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు. హమాలీలకు ఎగుమతులు దిగుమతులు అనేక కీలక పనులు చేస్తున్న హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. జీవిత పెన్షన్ 6000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 25న చలో కలెక్టరేట్ వనపర్తికి జిల్లా వ్యాప్తంగా గ్రామాల, మండలాల హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో వనపర్తి పట్టణ బజార్ హమాలీలు, తోపుడుబండ్ల హమాలీలు, సివిల్‌సప్లై, మార్కెట్‌యార్డ్ హమాలీలు, తెలంగాణ ఆల్ హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శాంతయ్య, నాయకులు నాగన్న, రాములు, బాలస్వామి, సీఐటీయు జిల్లా నాయకులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకోం

- ఆలయ పరిరక్షణ సమితి, అఖిలపక్షం నాయకులు
- పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మౌన దీక్ష



పెబ్బేరు : వేణుగోపాలస్వామి ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేదిలేదని ఆలయ పరిరక్షణ సమితి, అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆలయ నుంచి పెబ్బేరు పురపాలక కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి పురపాలక సంఘ కార్యాలయం ఎదుట నల్లగుడ్డ ధరించి మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలకులు భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం భూములను కాజేయాలని చూడడం సరైనది కాదన్నారు. ప్రతి శనివారం జరిగే సంత స్థలం అన్యాక్రాంతమైతే దానిపై ఆధారపడ్డ వందలాది కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 12 మంది కౌన్సిలర్ ఉండగా ప్రజలు చేస్తున్న ఆందోళనలో అధికార పార్టీకి చెందిన 8 మంది పాల్గొనకపోవడంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రజలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలపాలన్నారు. లేని పక్షంలో అధికార పార్టీ కౌన్సిలర్లు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్టీలకతీతంగా ప్రజలజీవనోపాధి దెబ్బతినకుండా ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనలో భాగంగా ఈ నెల 24న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న పట్టణ బంద్‌కు పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం వీరు మౌన దీక్ష కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి, సభ్యులు కొన్నిలు, పార్థు మహేందర్‌గౌడ్, సువర్ణ , వెంకటేష్, అశ్విని సత్యనారాయణ, అఖిలపక్షం నాయకులు గణపురం కృష్ణయ్య, విజయవర్ధన్ రెడ్డి, వెంకట్రాములు, దయాకర్‌రెడ్డి , వేమారెడ్డి , గోనెల సహదేవుడు , ఎం రాజశేఖర్, వెంకటరమణ, ఆంజనేయులు , ఎల్లస్వామి, కిషోర్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

ఆత్మకూరు : మండలంలోని మొట్లంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డ్యూయల్ డెస్కుల ఫిటింగ్ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు కార్యదర్శి సమయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న , విజయ్, శంతన్న తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం కమిటీ ఎన్నిక

ఆత్మకూరు : దళిత సంఘం , అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బి. జానకి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలిపల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా సోమ బాబు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారిగా గుఱ్ఱం శ్రీనివాసులు ప్రచార కార్యదర్శిగా అజయ్ కుమార్, బొల్లి మొగిలి, ఎసుము విజయ్, డీ రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సాయికుమార్,సీ మహేందర్,బీ. చంద్రశేఖర్, సలహాదారులుగా వెంకటేష్, కట్టలమంది రాజు, ఆర్సీ భగవంతు, ఈడ్పుర్తి శ్రీనివాసులు,మున్సిపల్‌చైర్మన్ లింగన్న, దేవీ,పాపారావులు, బాల్యమన్న, ఏటీ కురుమూర్తి, ఆటుగా లక్ష్మణ్, బీ చెన్నయ్య, కోట్ల వెంకటేష్, బొల్లి భగవంతులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘంఅధ్యక్షుడు కిషోర్, సంఘ సభ్యులు, దళితులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చైర్మన్

ఆత్మకూర్ : యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం ఉదయం 10 గంటలకు అమరచింత పట్టణానికి చెందిన బుడుకి బాషా పెద్ద కుమారుడు బుడుకి షౌకాత్ యాదగిరిగుట్ట దగ్గర కాలు జారి కింద పడిపోయి మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ పెద్ద గద్దగొంగ సంస్థ చైర్మన్ సాయి చందకు తెలిసింది. వెంటనే ఆయన మానవత్వంతో స్పందించారు స్వగ్రామం తరలించడానికి కావలసిన వాహన ఏర్పాటుకు అక్కడి ఎస్సైకి ఆయన ఫోన్ చేసి మాట్లాడి అమరచింతకి స్వయంగా ఆయనే కారును మాట్లాడి భువనగిరి గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో ఫోన్ చేసి మాట్లాడి ఆయన మృతదేహాన్ని అమరచింతకు పంపించారు. అందుకు పట్టణ వాసులు సాయిచందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం..

ఆత్మకూరు : మండలంలోని బాలకిష్టాపురం సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతి అమావాస్యకు అన్నదానం చేయడం ఆనవాయితీ.అందులో భాగంగా మంగళవారం అమావాస్య సందర్భంగా అన్నదానం నిర్వహించారు.గోపన్‌పేట గ్రామానికి చెందిన అయ్యన్న, వెంకటేష్ గౌడ్ అన్నదాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో గడీలక్ష్మీనారాయణ, సర్పంచ్ శంకరాల నాయక్, సత్యన్న, దేవస్థానం కమిటీ సభ్యులు మా సన్న, చంద్రయ్య,వార్డుమెంబర్ చిరంజీవి ,రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

కొత్తకోట : ఈ నెల 26వ జరుగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు కొటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు.. గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించారు. మండల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావాలని దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి కార్యకర్త , గ్రామనాయకులు, యువకులు వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీఎస్, సర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

నీటి సంపులో పడి వృద్ధురాలు మృతి

కొత్తకోట : కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సొంత తల్లిని కొడుకు కోడలు కలిసి హత్య చేశారని జేసీబీ రాములు గ్రామస్థులంతా దాడికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సంఘటనను పోలీస్ స్టేషన్ తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో శంకరమ్మ (60) సంవత్సరాలు తన ఇంటి ఆవరణలో గల సంపులో పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులంతా శంకరమ్మను చూడడానికి ఇంటి దగ్గరికి చేరారు.కనీసం లేవడానికి కూడా చేతకాని శంకరమ్మ సంపులో ఏ విధంగా దూకుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిరోజు కొడుకు కోడలు శంకరమ్మను కొట్టడం వల్ల రాత్రిలో దాడికి దిగారు. ప్రతిరోజు కొడుకు కోడలు కలిసి వేధిస్తూ ఉండేవారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ ప్రమాదం తెలుసుకున్న పోలీసులు జేసీబీ రాములు, శివమ్మలను ఆదుపులోకి తీసుకుని కొత్తకోట పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామస్థుల సాయంతో సంపులో నుంచి శంకరమ్మను బయటకు తీసి పోస్టు మార్టంకు తరలించారు. పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా రాములు, శివమ్మ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ- కల్వకుర్తి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు అన్నారు. ఈనెల 24 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహించ తలపెట్టిన సీపీఐ(ఎం) జనచైతన్య బస్సు యాత్రకు సంబంధించి గోడపత్రికలు మంగళవారం కల్వకుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని అన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, బాలయ్య, జగన్, యాదయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి గున్నెళ్ళ పరామర్శ..

నవ తెలంగాణ- వెల్దండ



రాచూర్ గ్రామానికి చెందిన కొంగళ్ల మాసయ్య అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. సమాచరం తెలుసు కున్న బిఆర్ఎస్ యువ నాయకులు గున్నెళ్ళ శ్రీనివాస్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వతాలు, వార్డు సభ్యులు కృష్ణయ్య, గ్రామస్తులు జంగయ్య,మల్లయ్య,కృష్ణయ్య, రాఘవేందర్ , వెంకటయ్య , అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల నిర్వహణ ..శిక్షణ విజయవంతం

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5000 పాఠశాలల్లో మొదలు పెట్టిన గ్రంధాలయ నిర్వహణ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లాలోని 150 పాఠశాలలో భాగంగా మొదటి పేజ్ లో భాగంగా మంగళవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక రోజు గ్రంధాలయం నిర్వహణ పఠనా వ్యూహాలు మార్గదర్శకాలు అనే శిక్షణ 50 మంది ఉపాధ్యాయులతో విజయ వంతంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి శ్రీ గోవిందా రాజులు మాట్లాడుతూ పిల్లలలో గ్రంథాలయాల నిర్వహణ సరిగా జరిగితే పిల్లల్లో చదవడం బాగా అభివృద్ధి అవుతారని తెలిపారు.గ్రంథాలయ పుస్తకాలు మిగతా వస్తువులు ఇచ్చారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వెంకటయ్య జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి .పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురుమయ్య. రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీ నరసింహారావు మణికంఠ. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి అపూర్వ స్పందన



అచ్చంపేట : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తుందని అచ్చంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. మంగళవారం ఉప్పునుంతల మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో తెలుగుదేశం ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమన్వయం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పండ్ల పైన కరపత్రాలు పంపిణీ చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హాయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇప్పటికీ అవి సాక్ష్యాలుగా నిలుస్తున్నా యని పూర్తి చేశారు. ఈ కార్య క్రమం లో స్వచ్ఛందంగా కొత్తగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 50 మంది యువకులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ఆర్. కాశన్న మన్య, విష్ణు, మల్లేష్ ముదిరాజ్ , ఎత్తయ్య నిరంజన్, శేఖర్ గౌడ్, పరుశురాం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, యువకులు, తెలుగు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

కార్యకర్త తల్లిని పరామర్శించి ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : నెల రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతు హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అచ్చంపేట బి ఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కోటకిషోర్ తల్లి యాదమ్మ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కలిసి యోగక్షేమాలను తెలుసుకొని ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులు యాదగిరి, శోభ, వినయ్ లతో మాట్లాడి తన సహాయం ఎప్పుడు ఉంటుందని తెలిపి వారికి ధైర్యం చెప్పారు.

పన్నులలో ఐదు శాతం రాయితీని పొందండి


అచ్చంపేట రూరల్ : ఇంటి పన్నులను సకాలంలో కట్టి పట్టణ అభివృద్ధికి తోడ్పాటును అందిం చాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర సింహగౌడ్ ప్రజలను ఉద్దేశించి కోరారు. మంగళవారం పన్ను వసూల్లో భాగంగా చైర్మన్ నర్సింహ గౌడ్ స్వయంగా గృహ యజమా నులకు ఫోన్ చేసి పన్ను కట్టించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ ఇంటి పన్ను బకాయి లేకుండా ఈ మార్చి నెలలో పూర్తిగా కట్టినచో ప్రభుత్వ నిబంధనల మేరకు వచ్చే ఏప్రిల్ నెలలో 5శాతం రాయితీతో ఇంటి పన్ను కట్టుకోవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, కౌన్సిలర్ గడ్డం రమేష్ ,మున్సిపల్ సిబ్బంది ఆర్ఐ గౌస్, మున్సిపల్ సిబ్బంది జాకీర్ హుస్సేన్ , వినోద్ , ప్రేమ్ నాయక్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ



వంగూరు : వంగూరు మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన చింతకుట్ల రమేష్(30) అనే యువకుడు ఈ శనివారం ఒడిశాలో జరిగిన రోడ్డు ప్రమా దంలో మరణించిన విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులు అయినటువంటి 10వ తరగతి బ్యాచ్ 20వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో వంగూరు మండలాధ్యక్షుడు పండిత్ రావ్ ,ఉపసర్పంచ్ జనార్దన్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దశరథం,వార్డు మెంబర్లు రఫీ,జంగయ్య,వంగూరు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కయ్యూమ్ ఖాన్,సీనియర్ నాయకులు చంద్రయ్య, సత్యనారాయణ, బక్కయ్య, రాఘవేందర్ గౌడ్, నాయకులు ఆలూరి మల్లేశ్, గఫుర్,జంగయ్య, అజయ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతే రాజు అంటున్న పనితీరు ఏమాయే....?



వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు కార్యక్రమంతో రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా రైతుబంధు కార్యక్రమం సంగతి ఏమాయే అని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుబంధు వస్తుందని నిరాశతో ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు జనార్దన్, రఫీ, శివ, శంకర్, శేఖర్ జంగయ్య, దశరథం, ఖయ్యూం, లక్ష్మయ్య, చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

ఆర్థిక అవసరాలపై అవగాహన



పెంట్ల వెల్లి : మండల పరిధి లోని మల్లేశ్వరం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి బి.గోవిందు ఆధ్వర్యంలో రైతులు, మహిళలు, యువకులకు అవసరమైన ఆర్థిక అవసరాలు వాటి యొక్క నిర్వహణ జాగ్రత్తలు వంటి విషయ పరిజ్ఞానం ను అందించటానికి గాను సెబీ రిసోర్స్ అధికారి డాక్టర్. ఏం.ఎ.స్ఆర్ ఆంజనేయులు వర్క్‌షాప్ నిర్వహించారు. . ఈసందర్భ ంగా వారు మాట్లాడుతూ సెబీ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డు అఫ్ ఇండియా కార్యక్రమంలో మధ్య తరగతి ఆదాయ వర్గాల ప్రజలకు ఆర్థిక పరమైన అంశాలు పొదుపు, పెట్టుబడులు,వాటికీ సంబంధించిన పథకాలు, సంపద కేటా యింపుల వ్యూహ రచన,భద్రతకు సంబందించిన పథకాలు, రుణ సంబంధ పథకాలు, అంశాలపై అవగాహన కలిపించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు , బాలరాజు రైతులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ లు అయిన వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యా తదితర శాఖలు సమన్వయం తో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్త హీనత ఇతర జబ్బులను అరికట్టడానికి పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కో శాఖకు లక్ష్యాన్ని నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ పక్షం రోజుల పోషణ్ అభియాన్ లో ప్రతి అంగన్వాడీ సెంటర్ ద్వారా 5 సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఒక్కరికి ఖచ్చితమైన బరువు, కొలతలు తీసి రిజిష్టరులో నమోదు చేసి ఆన్లైన్ చెయ్యాలని ఇందులో అంగన్వాడీ సూపర్ వైజర్ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కొలతలు, ప్రమాణాలనే నిర్దిష్ట ప్రమాణాలుగా భావిస్తామని తెలియజేశారు. ఇప్పటి వరకు ఏ పిల్లవాడికి ఏ ఏ టీకాలు ఇవ్వడం జరిగింది ఇంకా మిగిలిపోయిన టీకాలు ఇంటివి అనే వివరాలను పకడ్బందీగా గుర్తించి రిజిష్టరులో నమోదు చేయాలని సూచించారు. నట్టాల నివారణ మందుల పై విస్తృతంగా ప్రచారం, అవగాహన కార్యక్రమం చేపట్టాలి. పిల్లలు, గర్భిణీలకు పౌష్టికారం పై అవగాహన కల్పించడం. 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల కు టెక్ హోమ్ రేషన్ వివరాలు అప్డేట్ చేయడం వంటి కార్యక్రమాలను లక్ష్యంగా పెట్టుకొని వందశాతం ఖచ్చితత్వం తో పూర్తి చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో, ప్రతి పాఠశాల, కళాశాల, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు కావాల్సిన మట్టి, మొక్కలు ఇతర సదుపాయాలు కల్పించే బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగిస్తూ డీపీఓకు తగు ఆదేశాలు జారీ చేశారు. చేతిని శుభ్రంగా కడుక్కునే నైపుణ్య శిక్షణ, పారిశుధ్యం, పౌష్టికాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళలకు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాల పై స్వయం సహాయక సంఘాల మహిళలకు, గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించే బాధ్యలు అప్పగించారు.కౌమార దశ అమ్మాయిలు, గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం నివేదికను రూపొందించే బాధ్యతను జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా శాఖ, వసతి గృహాలు వార్డెన్లు, ప్రిన్సిపాల్ లపై ఉందని తెలియజేసారు. జిల్లాలో ఎంతమంది రక్త హీనతతో బాధపడుతున్నారో ఖచ్చితమైన నివేదిక రూపొందించాల్సిందిగా ఆదేశించారు. అనంతరం పోషణ్ పక్వాడా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, డి.పి.ఓ కృష్ణ, బి.సి. సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్, మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీధర్, డిప్యూటీ సి.ఈ.ఓ భాగ్యలక్ష్మి, సఖి సెంటర్ అధికారిణి సునీత, డి.సి.పి.ఓ నిరంజన్, సి.డి.పి.ఓ లు, అంగన్వాడీ సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్ లో అర్హులకు దుకాణాలు

- రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మొహమ్మద్ మసీ ఉల్లా ఖాన్

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు స్థలంలో సమగ్ర సమాచారాన్ని సేకరించి అర్హులైన వారికి ఆటోనగర్ లో నిబంధనల ప్రకారం దుకాణాలను కేటాయించ డానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ మసి ఉల్లా ఖాన్ అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన మెకానిక్ లు ఇతర టెక్నికల్ కార్మికులు ముస్లిం సంఘాల పెద్దల ఆధ్వర్యంలో నాంపల్లిలోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మెకానిక్ లకు 2012 నుంచి దుకాణాలు కేటాయిస్తామని హామీలు ఇస్తూ పట్టించుకోవడంలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా గతంలో ఇట్టి స్థలంలో ఆటోనగర్ నిర్మిస్తామని స్థానిక వక్ఫ్ కమిటీ ఆధ్వర్యంలో తీర్మానించడం జరిగిందన్నారు. మెకానిక్ ల కోసం ఆటోనగర్ ను ఏర్పాటు చేయకుండా ప్రధాన రహదారికి అనుసరించి 20 దుకాణాలను ఇతరులకు కేటాయించడానికి ప్రస్తుత కమిటీ ముందుకు సాగుతున్నట్లు తెలిసిందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెప్పించుకొని ఆటోనగర్ అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు గతంలో నాగర్ కర్నూల్ డ్రామా మస్జీద్, మొలన్నా సహాబ్ దర్గా, వట్టెం దర్గా లకు రావలసిన నిధులను జారీ చేయాలని కోరగా వెంటనే బకాయి ఉన్న నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతోపాటు నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు సమస్యలను మసీ ఉల్లా ఖాన్ దృష్టికి తీసుకురాగా ఆ సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఆస్తుల పరిరక్షణకు పక్కన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు మహమ్మద్ హబీబ్ ఖాన్, మహమ్మద్ సాదిక్ పాషా, యాకూబ్ బావజీర్, హబీబ్ ఉర్ రహ్మాన్, మహమ్మద్ గౌస్,ఖాజా ఖాన్, మహమ్మద్ ఖాదర్, మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ హుస్సేన్, అశ్రఫ్ లతోపాటు సుమారు 150 మంది మెకానిక్ లు, ఇతర టెక్నికల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో పార్లమెంటు ముట్టడిని జయప్రదం చేయండి

నవ తెలంగాణ- కోడేరు



కోడేరు మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు పార్లమెంటు ముట్టడికి ఏప్రిల్ 5న మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ జరుగుతుందని 2023- 24 ఆర్థిక సంవత్సరం కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కుబేరులు, సంపన్నుల కోరిక మేరకు రూపొందించి నట్టుగా స్పష్టమవుతున్నది. ఈ బడ్జెట్ రైతులు, పేదలు, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం మండల కార్యదర్శి రమేష్, అధ్యక్షులు శివశంకర్, జి ఎం పి ఎస్ జిల్లా నాయకులు బి చంద్రమౌళి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి మాలిక్, జి శంకర్, మండల నాయకులు కడారి భగవంతు, శ్రీశైలం, కే కురుమయ్య, బొక్కలయ్య, సుగుణమ్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం: సీపీఐ(ఎం)



కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో జన చైతన్య బస్సు యాత్ర పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ మోడీ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మంది నీ పేదలుగా చేశారు. దేశమంటే అంబానీ ఆదానిల సొత్తుగా మార్చేశారు నూనె గ్యాస్ పెట్రోల్ డీజిల్ తో సహా అన్ని సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారు లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానన్న మోడీ ఎన్నికల ముందు చెప్పిన హామీ నేడు గద్దెనెక్కాక తినే తిండి మీద కట్టుకునే బట్టల మీద మనం రోజువారిగా వాడుకునే ప్రతి వస్తువు మీద ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జిఎస్టి విధించారు. దీంతో ధరలు పెరిగాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కి ఉద్యోగాలను పీకేస్తున్నారని ఆరోపి ంచారు. ఈనెల 28వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి సలీం, బి బాల పీర్, సిపిఎం నాయకులు కే నరసింహ, బాలేశ్వరయ్య, పి చంద్ర నాయక్, రామకృష్ణ, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

పెంచిన పీహెచ్డీ కోర్స్ ఫీజులను తగ్గించాలి

కందనూలు : ఉస్మానియా యూనివర్సిటీలో పెంచిన పీహెచ్డీ కోర్స్ ఫీజులను తగ్గిం చాలని బిఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు. మంగళవారం మాట్లాడుతూ గత వందేళ్లుగా ఉస్మానియా యూనివ ర్సిటీ ఎన్నో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పలు రకాల పరిశోధనలకు కేంద్ర బిందువుగా వెలిసింది. న్యాక్ఏ గ్రేడ్ ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రతి ఏటా పీహెచ్డీ అడ్మిషన్ల భర్తీ ప్రక్రియను చేపట్టవచ్చు కానీ గత ఐదేళ్లుగా చేపట్టకపోవడం వలన పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల వేలం వాయిదా

పెంట్ల వెల్లి : మండలం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భూములు ఒక సంవత్సరం పాటు కౌలుకు ఇచ్చేందుకు ముందుగా ప్రకటించినట్టు నేడు అనగా 22న వేలము నిర్వహించాలని ట్రస్ట్ చైర్మన్ జంగా జీవన్ కుమార్ ప్రకటించారు.కానీ ఉగాది పండుగ కావడంతో నేడు వెలం పాట నిర్వహించడం లేదని వాయిద వేశామని ఆయన తెలిపారు.

కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లలకు సన్మానం

వెల్దండ: వెల్దండ మండల యువజన విభాగం అధ్యక్షుడు జంగిలి నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన జయ ప్రకాష్ , రవీందర్ లను వెల్దండ మండల బిఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడు సడమోని బాలకృష్ణ, కంటోనీ పల్లి గ్రామ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, వెల్దండ గ్రామ ఉపాధ్యక్షుడు చందు మాస్టర్,సీనియర్ నాయకులు గజినీ శ్రీను,లింగం,రఘు గౌడ్,బర్కం గణేష్,శ్రీను,రాజు,రమేష్ అపాల్గొన్నారు.

25న అఖిలపక్ష బంద్

తాడూరు : అఖిలపక్ష బంద్‌ను విజయవంతం చేయాలని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మార్చి 25న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం బంద్ ను విజయవంతం చేయాలని అఖిలపక్షానాయకులు పిలుపు నిచ్చారు. తాడూర్ మండల కేంద్రం లో మంగళవారం అంబేద్కర్ విగ్రహం అఖిలపక్ష పార్టీల తో సమావేశం నిర్వహించారు.కార్యాక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కరిగళ్ళ దశరథం, మైనార్టీల జిల్లా అధ్యక్షుడు యుండి లైకో దిన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాశన్న , కాంగ్రెస్ ఉప సర్పంచ్ బుచ్చయ్య, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటనారాయణ, జగజీవన్ రావు విగ్రహిష్కరణ కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వెంకటయ్య ,తిమ్మగళ్ళ కురుమయ్య ,లక్ష్మయ్య, పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుల్తాన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు వైద్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటి పరీక్షలు చెయ్యాలని వైద్య సిబ్బందిని కోరారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుల్తాన్ తో పాటు ఉప సర్పంచ్ జానకిరామ్ రెడ్డి కంటి వెలుగు వైద్యులు, వైద్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే కాలంలో బిఎస్పి అధికారం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- తాడూర్



రాబోయే కాలంలో బిఎస్పి అధికారం చేపడుతుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తాడూరు మండల బహుజన రాజాధికార యాత్ర పాపగల్ గ్రామంలో మంగళవారం నిర్వహి ంచారు. డీఎస్పీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెను బర్రెలు ఆశ చూపి రాజాధికారానికి బహుజనులను దూరం చేయడానికి బహుజన బిడ్డలు చదువుకు దూరడం చేయడమే క్వొస్షన్ పేపర్ లీకేజ్ చేసి కోట్లు కోట్లు ఘటిస్తున్నారని బహుజన విద్యార్థులు తల్లిదండ్రులు కాయ కష్టం చేసి పంపించిన డబ్బుతో కోచింగులకు వెళ్లి చదువుకొని కొలువులు చేస్తారని ఆశతో ఉంటే వారిని నట్టేట ముంచి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. అకాలంగా వర్షాలు పడి వర్షాలకు పంట ప్రాణ నష్టం జరిగిన సంబంధిత మంత్రి గానీ ఎమ్మెల్యేలు గానీ రైతుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. కానీ కెసిఆర్ బిడ్డను కాపాడుకోవడంలో ఢిల్లీ టూర్లలో వాళ్ళు బిజీబిజీగా గడుపుతున్నారన్నారు. ఇలాంటి దొంగ పార్టీలను దోపిడి పార్టీలను అంతం చేయడానికి బహుజన అధికారం కోసం బహుజన సమాజ్ పార్టీ జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ సీట్లను పంచుకొని దళిత బహుజనుల రాజాధికారం చేపట్టాన డానికి అందరినీ ఆహ్వానిస్తుం దన్నారు. రాబోయే కాలంలో బిఎస్పి అధికారం చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ అంతటి నాగన్న అసెంబ్లీ ఇంచార్జి పృధ్వి బొందల లక్ష్మణ్ ,నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు కళ్యాణ్ ,బంగారయ్య , అంజి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు

మక్తల్ : చైతన్యంతో ఓటేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు మార్పు ను కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి ఏవియన్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయులందరికీ మక్తల్ తపస్ శాఖ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి నరసింహ మాట్లాడుతూ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్సీ ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామని అన్నారు. చైతన్యవంతంగా ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకొని ఏవిఎన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ఎంతో శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ,తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున మండల గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్,మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ కేజీబీవీ,గురుకుల ఉపాధ్యాయులు మాధవి, రాధిక,రేణుక,శ్రీలత,సుధ,శ్వేత, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తిమ్మాజీపేట : మండలంలోని ఆవంచ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో మంగళవారం సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ నాటిక ప్రదర్శన నిర్వహి ంచారు. అనంతరం ప్రత్యేక జాతీయ సేవా శిబిరం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సిరీన్ హిమబిందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి రావేపు విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ

తిమ్మాజీపేట : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆవంచ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వాళ్ల రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు టైంకు వచ్చి ఆసుపత్రికి వచ్చేవారికి వైద్య పరీక్షలు అందించాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

నిఖిత మృతి పై న్యాయ విచారణ చేపట్టాలి: టీడీపీ

అచ్చంపేట : మన్ననూరు బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో చనిపోయిన నిఖిత మృతిపై న్యాయ విచారణ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అఖిలపక్షం అద్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం రిలే దీక్షలను సందర్శించిన మోపతయ్య మాట్లాడారు. నిఖితకు న్యాయం చేయాలని లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పక్షాలను కలుపుకుని మన్నానుర్ జాతీయ రహదారి దిగ్బంధం చేస్తాం అన్నారు బిజెపి ఇన్చార్జి దేవని సతీష్ మాదిగ మాట్లాడుతూ నాగిళ్ళ నిఖిత చనిపోతే ఎమ్మెల్యే గువ్వ ల ప్రమేయం లేకుంటే...! 12 గంటలకు పోస్టుమార్టం ఎలా చేస్తారు ..? ఎమ్మెల్యే హస్తం లేకుంటే ...! అధికారుల ఒత్తిడి లేకుం టే...! పోలీసులు 14 రోజుల గడుస్తున్నా ఇంత వరకు నిఖిత మృతి పై ఎందుకు విచారణ చేపడుతా లేరని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్య దర్శి కాశన్న యదవ్ ,నల్లమల యురేనియం వ్యతిరేక కమిటీ జేఏసీ కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 బుధవారం 22 మార్చి 2023

ఎమ్మెల్సీకి సన్మానం



మల్దకల్: కేటీఆర్ అదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాలనిమిత్తం గద్వాల జిల్లాకు వచ్చిన జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు ను జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా వచ్చిన ఎమ్మెల్సీ జోగులాంబ గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల సుదీర్ఘ చర్చ జరిపారు. అనంతరం అక్కడే టిఫిన్ చేశారు.. అతిధిగా వచ్చిన ఎమ్మెల్సీ ని జెడ్పీ చైర్ పర్సన్ శాలువా ,పుష్పగుచ్చాంతో సన్మాని ంచారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సభ్యులు ఉన్నారు.

నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే



ఊట్కూర్ : నిరుపేదలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని తాహసీల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి నిరుపేదలకు అందడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు . తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే



ధరూర్ : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల బోయ శివప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన ఆయన కుటుంబానికి రూ. 2 లక్షల ప్రమాద బీమా కింద రెండులక్షల చెక్కును మంగళవారం వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా శివప్ప కుమార్తె నామినీ బోయ జ్యోతికి రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ ఆసరా పిం ఛన్, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నే రుగా ప్రజలే లబ్ధి పొందే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలనుఅందిస్తున్న ఏకైకనాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేటీ దొడ్డి మండల జెడ్పీటీసీ రాజశేఖర్, ధరూర్ వైస్ ఎంపీపి సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బషీర్, భీమ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

నారాయణపేటటౌన్: అమావాస్యను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి ఆంజనేయస్వామి దేవాలయంలో , దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని, నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్ : నారాయణపేట నియోజకవర్గం పరిధిలోని కోయిలకొండ మండలం చంద్రాస్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం పేట ఎంఎల్ఏ ఎస్ఆర్ రెడ్డి ప్రారంభించారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటిచూపుతో బాధపడరాదని ముఖ్యమంత్రి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవీందర్‌రెడ్డి, మండల పదాధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూర్ : గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొగ్దుంపూర్ సర్పంచ్ కోనేటి సుశీలమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని గ్రామ పంచాయత్ భవనంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.గామంలో ఐదు రోజులపాటు కంటి వెలుగు శిబిరం ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య శిబిరం వైద్యులు ,వార్డ్ మెంబర్లు , గ్రామ పెద్దలు ,ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

మల్లకల్ : మండలంలోని మద్దెల బండ గ్రామంలో మంగళవారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొత్తింటి జయమ్మ, వైస్ ఎంపీపీ వీరన్న రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగాసర్పంచ్, వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు , కళ్లజోడు అందించ నున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 12వరకు కంటివెలుగు శిబిరాన్ని వినియో గించుకో వాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ప్రణీత మాట్లాడుతూ ఆరు టేబుళ్ల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మొదట టేబుల్ లో దగ్గర వివరాలు సేకరించి రెండవ టేబుల్ దగ్గర వైద్యాధికారి పరీక్షించి మూడవ టేబుల్ దగ్గర చుక్కల మందులు, నాలుగోవ టేబుల్ దగ్గర అధునాతన మిషన్ తో పరిశించి ఐదవ టేబుల్ దగ్గర అవసరమైన వాటికి కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ. కృష్ణయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి మారెప్ప, వార్డు మెంబర్, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

గట్టు : పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం మనిఎల్ ఐ సీ గ్రామాలయ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపు, జోగులాంబ గద్వాల జిల్లా ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రాణేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పెంచికలపాడు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్ రూమ్‌ను ఉపసర్పంచ్ ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ మబ్బురాళ్ల శివప్ప ప్రారంభించి మాట్లాడారు.యూపీఎస్ పాఠశాల విద్యార్థినులకు తమిళనాడుకు చెందిన ఎల్ ఐ సీ గ్రామాలయ స్వచ్ఛంద సంస్థ 3.35 లక్షల వ్యయంతో బాలికల కోసం ప్రత్యేక టాయిలెట్ .ఎల్ ఐసీ గ్రామాలయ స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం టాయిలెట్లు నిర్మించడం ద్వారా పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరు కావడానికి దోహదపడుతుందన్నారు. పాఠశాలలోమౌలిక సౌకర్యాలు కల్పించడం ద్వారా బాలికల విద్యను పెంపొందించడం తమ ఆశయ మ న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల టాయిలెట్ మంజూరు చేసిన సంస్థ ప్రతినిధులకు పాఠశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్ర మం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ బాట్, విజయ్‌సింహాచారి, ఆంజనేయులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీమ్ పాషా పాల్గొన్నారు.

వంటల పోటీలు

మల్దకల్ : మండల కేంద్రంలోని రెండు, మూడు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షంలో భాగంగా వంటల పోటీలు నిర్వహించారు. ఈ అతిథిగా ప్రాజెక్ట్ సీడీసీఓ కమలాదేవి వ్యవహరించారు . చిరుధాన్యాలను ఉపయోగిస్తూ వంట చేసిన హరీష్ ,నరేంద్ర విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు ఉపయోగిస్తూ చేసిన వంటకాలు ఎంతో ఆరోగ్యకరమైనవి, బలవర్ధకమైనవని తెలిపారు.మన పెద్దలు చిరుధాన్యాలైన కొర్రలు,రాగులు, అరికెలు,సామలు, ఊదలు, వరిగలు, సజ్జలు, జొన్నలు ఉప యోగిస్తూ అనేక రకాల వంటకాలు తయారు చేసి తినే వారని సూచించారు. నేటి తరం ఫాస్ట్ ఫుడ్స్ కు అలవాటు పడి అనారోగ్యం పాలవు చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పోషణ పక్షంలో భాగంగా ప్రజలకు వీటిపై అవగా హన కల్పించాలన్నారు.చిరుధాన్యాలు గర్భిణీ స్త్రీలు తినడం వలన కడుపులో బిడ్డ ఆరో గ్యంగా పుడతాడని, పిల్లలకు ఇవ్వడం వలన వారు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. హ్యాండ్ వాష్ చేయిం చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, రంగమ్మ, మహే శ్వరమ్మ , ఆయానవీన, గర్భిణి స్త్రీలు ,బాలింతలు, కిషోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ వెంకటరామిరెడ్డి



మక్తల్‌లో..



ధరూర్‌లో..

మక్తల్ : జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ వెంకటరామిరెడ్డి కోరారు.మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చ్ 24 నుంచి 29 వరకు నిర్వహించే జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలు శరవేగంగా ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను అమ్మేస్తూ మరోవైపు ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను విడగొడుతూ విభజించు పాలించు అనే విధంగా వివరిస్తుందని విమర్శించారు. ప్రజల మధ్య శాంతి నేలకొల్పడం ద్వారా సమాజం ఏనాడు అభివృద్ధి చెందదని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. మార్చి 27న నారాయణపేట జిల్లా కేంద్రంలో బస్సు యాత్ర బహిరంగ సభలో మక్తల్ నియోజకవర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మక్తల్ ఏరియా కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు, సీపీఎం మక్తల్ మండల్ కన్వీనర్ గోవిందరాజ , ఏరియా కమిటీసభ్యులు బీ శివ, నరసింహ,నారాయణ, పాల్గొన్నారు.

ధరూర్ : కేంద్రం అనుసరిస్తున్న కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. జోగులంబ గద్వాల జిల్లా కు ఈ నెల 27 న జన చైతన్య యాత్ర గద్వాల్ కు రానున్నది అని అదే రోజు సాయంత్రం 5 గంటలకు పాత బస్టాండ్ లో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లో మధ్యాహ్నం కార్మికులతో కలిసి జన చైతన్య యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నీరు గార్చేందుకు కేంద్రం పుణుకున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు ను బీసీ ఎస్సీ ఎస్టీలలో కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు అంశాన్ని ములనపేడేసి వారిని విస్మరించిందని అన్నారు. భేటీ పాడావో భేటీ బచావో అని ఒక వైపు చెబుతూనే అని ఒక వైపు చెబుతూనే మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. చట్టబద్ధ హక్కుల కోసం పోరాడాలని పొరదకపోతే ప్రజల హక్కులు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలలో చైతన్యం నింపేందుకు ఈ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. 27 న సాయంత్రం జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీవీ. నర్సింహా, ఉప్పేర్ నర్సింహా నాయకులు బీ.నర్సింహా , మల్లేష్ , చిరంజీవి, వెంకటేష్ , రామంజి ,రాజేష్, పరశురాముడు , వెంకటన్న , నర్సింహులు పాల్గొన్నారు.

అలంపూర్ : సీపీఎం పార్టీ అధ్వర్యంలో ఈ నెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు, మండల కార్యదర్శి బీ.నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం జనచైతన్య యాత్ర బహిరంగ సంబంధించిన పోస్టర్ ను అలంపూర్ పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జీ.రాజు, పార్టీ మండల కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ,ఆర్ఎస్ఎస్ దేశంలోని ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ప్రజల మధ్య మతాల పేరుతో, కులం పేరుతో విడగొట్టి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందనీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు, బ్యాంక్ ఋణాలు మాఫీ చేస్తూ, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని అన్నారు. సామాజిక న్యాయం, రిజర్వేషన్లు నీరు గార్చెందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని, రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బిసి కులగణన చేపట్టమంటే కుంటి సాకులతో తప్పించుకుంటోందని అన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలుగా ప్రచారం చేస్తుందన్నారు. వీటిపై ప్రజల చైతన్య పరిచేందుకే సీపీఎం జన చైతన్య యాత్ర చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నెల 27 న గద్వాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాజు, వెంకటస్వామి,,అయ్యప్ప, ఏలీయా, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మదిలేటి అన్నారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తా లోను జన చైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 29 వరకు జన చైతన్య యాత్రలు చేపట్టినట్లు తెలిపారు. అఖిలభారత కమిటీ పిలుపుమేరకు ఈనెల 27 బస్సు యాత్ర జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రవేశిస్తుందని భారీ బహిరంగ సభ ఉంటున్నట్లు తెలిపారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం , మతసామరస్యం , ప్రజాస్వామ్యం , సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిలభారత కమిటీ పిలుపుతో తెలంగాణ రాష్ట్రంలో 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతాయని పేర్కొన్నారు. నాయకులు జీకే ఇదన్న , వెంకటేశ్వర్లు , మద్దిలేటి ,అబ్బాస్ , ఆనంద్, హమాలీ సం ఘం, ఆటో యూనియన్ సంఘం , కార్మిక సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

గట్టు : బస్టాండు ఆవరణలో ఈ నెల 27వ తేదీ రోజు జోగులాంబ గద్వాలకు జనాచైతన్య యాత్ర బస్సు జాత రానున్న సందర్భంగా గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం ఈ యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. యువత, ప్రజలను మతోన్మాదం పేరుపైన జాతీయత పేరు మీద తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. భవిష్యత్‌లో ఈ దేశాన్ని వెయ్యి సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లి ప్రయత్నం చేస్తుందని, ఇది దేశ ప్రజనికి చాలా ప్రమాదకరమని అన్నారు. దీన్ని ప్రజలకు వివరించడానికి జనచైతన్య యాత్ర వస్తుందని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని నర్మదా , మండల కార్యదర్శి ఆంజనేయులు, శాఖ కార్యదర్శి ఉరుకుందు , హమాలీ కార్మికులు చంద్రు, బలరాముడు , వెంకటేశు, స్వామి ,నర్సింలు, నాగేష్ ,వెంకటేశ్, జగన్‌లు పాల్గొన్నారు.



గట్టులో..



అలంపూర్‌లో..

నడిగడ్డ మార్పు కోసమే ఆత్మగౌరవ పాదయాత్ర

- గొంగళ్ల రంజిత్ కుమార్.
- కేటీ.దొడ్డి, ధరూర్‌ల మీదుగా పాదయాత్ర



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా: కేటీ దొడ్డి , ధరూర్ మండలాల మీదుగా నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర 5వ రోజు కేటీ దొడ్డి మండలంలోని సోమవారం వెంకటాపురం, ఈర్లబండ, పాతపాలెం గ్రామాల మీదుగా సాగిన ఆత్మగౌరవ పాదయాత్ర మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత ధరూర్ మండలంలోని నీలహళ్లి, నెట్టెంపాడు, నాగర్ దొడ్డి, ధ్యాగదొడ్డి, ఉప్పేరు వరకు కొనసాగింది. నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా కె.టి.దొడ్డి మండలం ఈర్లబండ, పాతపాలెం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌కి గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ధరూర్ మండలంలోని నీలహళ్లి, నెట్టెంపాడు, నాగర్ దొడ్డి, గ్రామానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో గొంగళ్లకు గ్రామస్తులు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర నిర్వహించడానికి ముఖ్య కారణం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద వర్గాలు బహుజన ప్రజలందరినీ గ్రామ గ్రామాన ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ కార్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ మార్పు కోసమే బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం నడిగడ్డ ప్రజలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలాగే నీలహళ్లి లో అర్హులైన వారికి పెన్షన్స్ అందడం లేదని రంజిత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న,రంగస్వామి, కె.టి. దొడ్డి మండల నాయకులు అంజి, భీమన్ గౌడ్, ఏసు, ఎల్లేష్,ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెం పాడు గోవిందు, ఉపా ధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు, కార్యదర్శి రాము మల్ద కల్ మండల అధ్యక్షుడు విష్ణు, ప్రేమ్ రాజ్,తిమ్మప్ప, శివన్న,ఎల్లప్ప,మహలింగప్ప పాల్గొన్నారు.

మండలంలో సమ్మేళనం పెట్టడం సిగ్గుచేటు : కాంగ్రెస్



గట్టు : ఒకవైపు రైతుల అరెస్టు చేస్తుంటే... అదే మండలంలో సమ్మేళనం పెట్టడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి నాయుడు అన్నారు. మంగళవారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గట్టు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ చిన్నోనిపల్లి గ్రామం దగ్గర ఆయకట్టులేని రిజర్వాయర్ నిర్మించేందుకు 2005 లో సర్వే చేసి 2006లో 2,650పై గా భూమిని సేకరించారు. దీంతో 422 రోజులగా చిన్నోని పల్లి,ఇందువాసి, లింగాపురం, బోయలగూడెం చాగదోన నిర్వాసితులు దీక్ష చేస్తున్న రైతులను అడ్డుకొని , పోలీసులు అక్రమంగా గ్రామాల్లోకి వెళ్లి నిర్వాసితులు ఇంటి ముందర పహారకాశి అరెస్టులు చేసి అర్ధరాత్రి వేళ పోలీస్టేషన్లో తీసుకువెళ్లడం ఆ ప్రజాస్వామికమని అన్నారు. ఒకవైపు రిజర్వాయర్ కోసం పోరాటం చేసి అక్రమంగా అరెస్టు చేసిన రైతులను ఆదుకోవాల్సింది పోయి అదే మండలంలో రెండుసార్లు ఆత్మీయ సమ్మేళనం పెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డాడు... వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు...చిన్నోనిపల్లి రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో చెప్పాలన్నారు అని అన్నారు. ఇప్పటికైనా రైతులను ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు... లేనియెడల రైతులకు న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, రావన్న సైన్యం పాల్గొన్నారు .

కమిషన్లు ఇవ్వడానికే పనులు

గట్టు : 9 ఏళ్లలో చేయని చిన్నోనిపల్లి గట్టు ఎత్తిపోతల పథకం ఈ రోజు గుర్తొచ్చిందా.. రైతులు నేరస్తులా. టెర్రరిస్టులా. మూడు రోజులుగా పోలీస్ స్టేషన్లు తిప్పుతున్నారు. తోటపల్లి రిజర్వాయర్ రద్దు చేసినట్టే... చిన్నోనిపల్లి రిజర్వాయర్ను రద్దు చేయాలని బీజేపీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. గద్వాల పట్టణంలోడీకే.బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ.. 9 ఏండ్లుగా తట్టెడు మట్టి తీయని ప్రభుత్వం ఎన్నికలు రాగానే గట్టు ఎత్తిపోతల పథకం చిన్నోనిపల్లి రిజర్వాయర్ పనులు చేపట్టి ఎమ్మెల్యేకు కమిషన్ ఇవ్వడానికి పనులు చేస్తున్నారని ఘాటుగా ఆరోపించారు . 422 రోజుల నుంచి రిజర్వాయర్ను రద్దుచేసి భూములు అప్పగించాలని రైతుల దీక్షలు చేస్తే రాత్రికి రాత్రి పోలీసులు వారిని అరెస్టు చేయడంపై ఆగ్రహించారు. కలెక్టర్ ఎస్పీ వెంటనే జోక్యం చేసుకొని రైతులను వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు. చిన్నోనిపల్లి , సంఘాల రిజర్వాయర్ పనుల నాణ్యత పై గతంలోనే తాను ఫిర్యాదు చేశానని ఆ కాపీ కావాలంటే ఇస్తానని అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం తోటపల్లి రిజర్వాయర్ ను రద్దు చేసినట్లే చిన్నోనిపల్లి రిజర్వాయర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తోటపల్లి రిజర్వాయర్ కు 2006లో భూసేకరణ చేశారని చిన్నోనిపల్లికి 2005లో చేశారని గుర్తు చేశారుగట్టు ఎత్తిపోతల పథకం చిన్నోనిపల్లి రిజర్వాయర్ పనుల కమిషన్ల ద్వారా మళ్లీ ఓట్లు దండుకోవడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కమిషన్ పనులు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులుచ, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు , జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కబీర్దాస్ నరసింహ,జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు మధుసూదన్ , కౌన్సిలర్ రజక జయశ్రీ ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నారాయణపేటటౌన్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. నారాయణపేట మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామ శివారులోని ఎకో పార్క్ లో అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని సమయానికి వర్షాలు పడతాయని మంచి గాలి ప్రతి ఒక్కరికి అందుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఖాళీ స్థలాల్లో పూల మొక్కలు, పళ్ల మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారిని వీణావాణి, కన్యాకుమారి, పద్మ ,నళిని, నారాయణరావు, సర్పంచ్ జమున బాయి తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం వేడుకలు.. ప్రభుత్వ పాఠశాల పనితీరుకు నిదర్శనం



ఊట్కూర్ : వార్షికోత్సవ వేడుకలు ప్రభుత్వ పాఠశాల పనితీరును నిదర్శనం అని ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలోవార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థుల ఆట, పాటలతో పాఠశాల వాతావరణం సందడిగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కేవలం మార్కుల కోసం పాఠ్య పుస్తకాలకు పరిమితం చేసే కేంద్రాలుగా కాకుండా విద్యార్థులు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో మానసిక ఉల్లసంతో సంపూర్ణ అభివృద్ధి చెందే కేంద్రాలుగా పనిచేస్తున్నాయని చెప్పుటకు నిదర్శనం అన్నారు. మన ఊరు మన బడి ద్వారా కొంత వరకు మన పాఠశాలలు కార్పొరేట్ స్థాయి హంగు ఆర్భాటాలతో కళకళలాడుతున్నాయన్నారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక దేవాలయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫజల్ అహ్మద్, చైర్మన్ అబ్దుల్ ఖాలిక్, మాజీ చైర్మన్లు మునీర్, వికార్, అన్వర్, వార్డ్ సభ్యులు ఇస్మాయిల్, ఉపాధ్యాయులు, అబ్దుల్ గఫార్, అబ్దుల్ కరీం, జరీనా బేగం, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర అమావాస్య సందర్భంగా చాకలి తాయప్ప, చాకలి లక్ష్మన్న కుమారులు అన్నదానం చేశారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం రెండు గంటలకు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.